పాపం పోట్టం పోయింది

— చింగుళ్ళ ఈశ్వర్ చక్రవర్తి

అంతా సీకటి. కాటికసుమంటి సీకటి. పొద్దిమీకి కొండనీడలెక్క సలీసప్పుడు లేనప్పుడు నక్కలు కూసినై- కుక్కలు మొరపెట్టుకున్నై. సంటిపిల్లలు గావుకేక పెట్టింద్రు. కాలం కంట్లె నీల్లు నింపుకుంది. దిక్కులు దిగులుపడ్డై.

కోడి కూసింది. పల్లె లేసింది. పేరు రామాయపల్లె. ఆయల్ల సుక్కురారం. మందంతాలేసి నెత్తికి నీల్లు పోస్కున్నరు. ఇండ్లెలికింద్రు. ఆకిల్లూడ్సి సామపు సల్లింద్రు. ఇడుపులలికి ముగ్గులేసింద్రు. నీల్లు చేదుక రాను చేతాండ్లు బొక్కెండ్లూ తీస్కొని బాయికాడ్కి పోతుంద్రు. అంతెల్లెమే గోదలు గాసే పోరగాడు తోట బాయి కాడికెల్లి లబోదిబోమని నెత్తినోరు కొట్టుకుంట వూల్లెకు వుర్కొస్తుండు. అన్ని సూసి అందరు నివ్వెర పోయింద్రు.

'బాయిల పీనుగుంది- బాయిల పీనుగుంది' వూరు సుట్టుముట్టు సాటిసెప్పిండు గోదలు కాసే పోరగాడు.

ఆ ముచ్చటయినంగనే వూరంత తుక్కతుక్క వుడికింది. ఎక్కడోల్లక్కడ నిలబడి గజగజ వొనుకుతుంద్రు. సుట్టుపక్కల వూర్లన్నీ వుర్కొచ్చినై. తోట బాయి సుట్టూ జాతరసాగింది. యింతకుముందెవ్వలూ బాయిల పడి సావలేదు. యిదే మొదటి సావు. అందుకే మంది వొకలిమీద వొకలు ఎక్కెక్కిసూస్తుంద్రు. ముక్కులు మూసుకోని పీనుగేమున్న ఆసన కొడ్తదేమో నంట. కొంతమంది పీనుగును సూడనీకి బుగులు పట్టి సూడనేలేదు. యింక కొంతమందైతే ఇండ్లల్లకెంచి బైటికే రాలే.

వూరిపెద్ద యాదగిరి పటేల్ పోలీసుకు రిపోర్టిచ్చిండు. ఇన్స్పెక్టరు పోలీసోల్లను తోలుకోని వొచ్చిండు. పోలీసోల్లల్ల యిద్దరు బారి యీతగాల్లు నడుముకు తాల్లు గట్టుకోని బాయిలకు దిగింద్రు. పీనుగుకు తాల్లుగట్టి బైటికి గుంజింద్రు. గడ్డాము కెళ్లింత మోపెడు గడ్డిలెచ్చి



పర్సి పీనుగును పండబెట్టింద్రు. పీనుగు ఎర్రబోయి నట్టే వున్నది. పెయ్యంత వుబ్బింది. బాయిల శాపయిన్నై గాని పీనుగునేం పీక్కతినలే. మన్సి బాయిల పడ్తె మూడుదినాలు అయితేగాని బైటికి తేండు. మూడు దినాలు బాయిలున్న పీనుగు వొంటిమీద ఎట్లున్న బట్టలు అట్లనేవున్నయి. పీనుగును సూసినోల్లందరు పక్కునబర్లి ఏడుసుండ్రు.

ఇన్సిపెక్టరు యాదగిరి పటేల్ దగ్గరకూసొని ఏందో మాట్లాడిండు శానసేపు. పంచినామా అయినంక పీనుగుకు కట్టె బట్ట తీస్కరాను పోయింద్రు వూరోల్లు.

నర్సిమ్మ యాదిగిరి పటేల్ తాన జీతగాడు. బాయిల బడి పచ్చింది నర్సిమ్మ పెండ్లామే. నర్సిమ్మకూ లచ్చిమికీ పెండ్లయి నాలుగేండ్లయింది. పెండ్లయిన కాన్నుంచీ యాదగిరి పటేల్ తాననే జీతానికి వుంటున్నరు- నర్సిమ్మ పొలం పనికి, లచ్చిమి పాసిపనికి.

పటేల్ ఇల్లు శాన పెద్దది. లంకంత వుంటే ఆ బంగ్లం పటేలు, పటేలు పెండ్లాం ఇద్దరే వుంటరు. వున్న వొక్క కొడుకు పట్నంల సదువుబోయిండు. ఇంటిపనికీ పంట్లపనికీ ఇద్దరూ బాగుంటరని పనిల బెట్టుకుండు పటేలు.

పనిల బెట్టుకునే ముందే ఇద్దర్కి పొద్దుమాపు తిండి బెట్టి నెలకింత జీతమోలె ఇస్తనని పటేలు మాట ముచ్చట జేస్కున్నడు. అట్లనే నడుస్తున్నయి దినాలు.

నర్సిమ్మ పొద్దుగాల్ల లేవంగనే నాగలి బుజాన యేస్కొని యెడ్లను తోల్కొని పొలంలకు పోతడు. లచ్చిమి గూడ లేవంగనే పాసిపనులల్ల మున్గుతది. జెర ఎండపొద్దు రాంగనే మొగనికి ఛానీల్లు తీస్కపోయి తాగిచ్చి తను గూడ తాగి మల్ల పన్లల్ల మున్గిపోతది.

గిట్ల దినాం యాష్టలేకుంట ఎవ్వలిపన్లు అల్లు చేస్కుంట పోవుడుసూసి పటేలు, పటేలు పెండ్లాం ఇద్దరూ యేంతో సంతోసపడ్డరు. శానదినాలకు మంచి జీతగాండ్లు దొర్కింద్రనుకున్నరు. దసరదీవిల పండుగలకు ఇద్దర్నీ కూసోబెట్టి కొత్తకొత్త బట్టలు బెట్టి, మిఠాయిలు, పిండి వొంటలు, పలావు బువ్వగిట్ల బెట్టింద్రు.

పటేలు, పటేలు పెండ్లాం గట్ల జేసుడుసూసి నర్సిమ్మ, లచ్చిమిగూడ సంతోసపడ్డరు. 'మీరే మా

కేవలం రూ.3,500/- చెల్లించి
BPL కలర్ టివి తీసుకెళ్ళండి!

మిగతాది సులభ వాయిదాలలో
పాత బ్లాక్ అండ్ వైట్ మార్చుకునే
సదుపాయం కూడా కలదు!



ఆంధ్రప్రదేశ్ ధరలో
వెంటనే లభ్యం!
బెంగుళూర్ ధరలో
బుకింగ్ సౌకర్యం!!
మోడల్
LT— Rs. 9214-40
LAN— Rs. 9,989-20
LAS— Rs. 11,674-00
FST— Rs. 15,319-20

SUVARNA
సోనోవిజన్
ఏలూరురోడ్, విజయవాడ-2

SUGUNA
సుగుణ
మీ గృహావసరములకు సుగుణ
డొమస్టిక్ పంపు సెట్లు


PLUNGER TYPE PUMPS


DOMESTIC MONOBLOC PUMPING SET

తయారుచేయువారు:
సుగుణ
ఇండస్ట్రియల్ కార్పొరేషన్
65, అవినాశి రోడ్డు, కోయంబత్తూరు-641 018
ఫోన్ : 25517 & 25518
వివరములకు సంప్రదించండి :
శ్రీ రామకృష్ణ కార్పొరేషన్
6, ఎల్లబాలు చెట్టి వీధి, మద్రాసు-600 001
ఫోను : 21110 - 30401
బ్రాంచి :
S.M. మోడి, కమర్షియల్ కాంప్లెక్స్, కర్బాలా మైదాన్,
M.G. రోడ్, సికింద్రాబాద్-500 003 (A.P.) ఫోన్ : 825291

అమ్మనాయినలు, మమ్ముల్ని దీవించుండ్రి' అంట ఇద్దరి కాల్లమీద పడ్డరు. అది సూసి పటేలు, పటేలు పెండ్లాంకూ కంట్లె నీల్లు దుంకినయి. ఆయల్లటి నుంచి ఆల్లిద్దర్నీ ఇంకింత మంచిగ సూస్కుంటున్నరు.

నిజంగనే లచ్చిమికీ, నర్సిమ్మకూ అమ్మనాయినలు లేరు. నర్సిమ్మ శిన్నప్పుడు గోదెలు కాసుకునేటప్పుడు అడివిల ఆగమయి అందర్కి దూరమయిండు. లచ్చిమి గూడ అమ్మనాయినలను పోగొట్టుకొని ఇంటింటికిదిర్గి ఆ పని ఈ పని చేస్కుంట బత్కుతుండేది. దేవుడు ఇద్దర్ని కలిపిండు. ఒకతొవ్వకు తెచ్చిండు. ఇద్దరు గల్సి నప్పట్నుంచీ యెంతో ముద్దొచ్చెటట్టు వుంటున్నరు.

పెండ్లయి నాలుగేండ్లయిందిగాని లచ్చిమి యింక నీల్లు పోసుకోలేదు. అదే జెర సింతలెక్కవునది. లయినా ఒకలినొకలు పసొల్ల లెక్క సూస్కుంట బత్కుతున్నరు.

పటేలుపెండ్లాంకు జెరమొచ్చింది. పటేలుకయినా- పటేలుపెండ్లానికయినా జెరమొస్తే ఆవుర్లె సూపెట్టరు. సక్కగ పట్నంకే తీస్కపోతరు. అట్లనే పటేలు పెండ్లాన్ని తీస్కపోయిండ్రు జెరం మంచిగ జేపియ్యనీకి. ఆరం దినాలు ఆస్పటాల్ల శేరీకుజేస్కోని జెరం మంచి గయినంక ఇంటికి పంపిండ్రు.

ఈ ఆరందినాలూ ఇంట్లెపనంతా లచ్చిమే జేసింది. దినాం పటేలుకు పొద్దుగాల్ల తానంజెయ్యనీకి వుదుకు నీల్లు బెట్టిచ్చుదుకాన్నుంచి పట్నంకు సద్దిగట్టిచ్చుదు వరకు అన్ని పన్లు లచ్చిమే జేసింది. ఇంట్లకు పోయి నందుకూ, ఇంట్ల తిర్గినందుకూ లచ్చిమి పసుపునీల్లతోని శుద్ది జేసేది దినాం.

పటేలు వొయిసు నల్వయికి అటిటువుంటయి. లచ్చిమి ఇర్వయేండ్ల వొయిసుపొల్ల. లచ్చిమి సూడనీకి శాన సక్కగుంటది. లచ్చిమిని వొక్కసారి సూస్తే మల్ల మల్ల సూడాలె ననిపిస్తది. పటేలుగూడ సక్కనోడే- పటేల్ సక్కదనంకంటే ఆయన గునమే యెంతో సక్కటిది. లచ్చిమి వొక్కతి కన్పించినా, వొక్కటి కల్సినా శెడ్డగ సూసెటోడు గాదు- శెడ్డగ ఆలోసన జేసె టోడు గాదు. లచ్చిమికి అదే దైర్యం. ఎంత రాత్రయినా పన్లన్నీ జేసి యింటికి బోయేది.

పట్నంనుంచి తిరిగొచ్చేటప్పుడు యెంట కొడుకును గూడ తెచ్చుకుంది పటేల్ పెండ్లాం. కొడుకు రాములు అమ్మనాయినల లెక్కనే మంచి రూపమున్నోడు. గునమే బాగలేదు. పట్నం సదువబోయి- అక్కడి బుద్దులన్ని నేర్సుకున్నడు. ఆడి పోరలు కంట్లేపడితేసాలు వొక్కటే ఏడిపించుడు. ఇంకేవేవో శీటికె పన్లు జేసుడు. రాములు కాలేజిల సదువుతున్నడుగాని అట్ల గొట్టడు. బుద్దులన్నీ వొంకర బుద్దులే—

వొక్కడే కొడ్కయిన మూలాన రాములు యెన్ని తేట పన్లు జేసినా- అట్ల జెయ్యొద్దు- ఇట్లజెయ్యొద్దు బిడ్డా అని నచ్చజెప్తరు అమ్మనాయిన. యినేవన్నీ యింటనే వుంటడు- జేసేవన్నీ జేస్తనే వుంటడు.

లచ్చిమి దినాం లెక్క పటేల్ ఇంట్ల పన్లన్నీ జేసి శీకటిపడ్డంక వొరంమీద నడ్సుకుంట యింటిబాట బట్టింది. ఇంట్లె దీపంబెట్టింది సూసి మొగడు ఇంట్లనే



వున్నడు అను సంతోసంగ యింటికిపోంగ తొవ్వల రాములు అడ్డపడ్డడు. లచ్చిమికి బుగులయింది. శిన్న పటేల్ తొవ్వకు ఎదురైనందుకు ఏమన్న అంటడేమో నంట యెన్కకే వుర్కొచ్చింది. రాములు అది సూసి లచ్చిమి యెంటబడ్డడు. ఇద్దరూ వుర్కుకుంట గడ్డాం దగ్గర ఆగిండ్రు. లచ్చిమికి సల్లని సెమ్టలు పట్టినయి. శిన్న పటేలు కొట్టనీకి వొచ్చిండనుకోని ఏడ్సుకుంట కూసుంది.

రాములు లచ్చిమి శేయి పట్టుకున్నడు. లచ్చిమి గజ గజ లాడింది. నేను నిన్ను యేమన తియ్యా- ఎందు కేడ్సుతవు అన్నాడు రాములు. అదిని లచ్చిమి జెర నగింది.

నువ్వు నగితే శాన బాగుంటవు- అంట లచ్చిమి శెంపను గిచ్చిండు రాములు- లచ్చిమి మొకం తిప్కుంది. నన్ను తాకొద్దు- నన్ను ముట్టొద్దు- నేను మీ కులపు దాన్ని కాదు- నేను మీ ఇంట్ల పాసిపనులు జేసిదాన్ని- నన్ను ఎవ్వలన్న తాకితే ఆల్లకు పాపం తగుల్తదని మా అవ్వ జెప్పింది శిన్నప్పుడు. కాల్లకు దండం పెట్టుకుంట బతిమాలింది లచ్చిమి.

అవ్వన్నీ వుత్తుత్తగ అంటరు. నువ్వు మన్సివే- నేను మన్సినే. తాకి తేమైతది- ముట్టి తేమైతది? అనుకుంట లచ్చిమిని దగ్గర్కి తీసుకున్నడు రాములు. లచ్చిమికి బుగులయి సిటుక్కున లేసి వుర్కపోయింది. రాములు లచ్చిమికొంగుబట్టి గుంజిండు. లచ్చిమి శాతి అంతా బైటపడ్డది.

ఇర్వయేండ్ల వొయిసుపిల్లను కొంగులేకుంట సూసె టల్లకు రాములుకు దయ్యం బట్టినట్టైంది. లచ్చిమిని గబుక్కున దగ్గర్కి గుంజుకోని రొమ్ములు పట్టుకున్నడు యేంజేస్తున్నడో తెల్వకుంటనే.

లచ్చిమి కోడిపెట్టలెక్క కొట్టుకున్నది. నేను మీ కులపుదాన్ని కాదు. నన్ను తాకొద్దు- నన్ను ముట్టొద్దు- నన్ను తాకితే నీకు పాపం తల్గుతది వొద్దు పటేల- వొద్దు పటేల అంట బత్మిలాడింది- రాములు యినలేదు. గడ్డాంల పడేసి మీదపడ్డడు- లచ్చిమి ఏడ్వంగ నడ్వంగ బాతం బట్టినట్టు.

రాములు మెల్లంగలేసి అటిటుసూసిండు- ఎవ్వలన్న సూసిండ్రేమోనంట. లచ్చిమిగూడా లేసింది. రాములు కాల్లకు దండం పెట్టుకున్నది. నన్ను తాకొద్దనంగ తాకినవు- నన్ను ముట్టొద్దనంగ ముట్టినవు- నేను మీ కులపుదాన్ని కాదనంగ శెడ్డపని జేసినవు- నువ్వు మైల బడ్డవు పటేలా- నువ్వు మైలపడ్డవు. బాయిలముస్గి నెత్తినిండ తానంజేసి మాంకాలమ్మ సుట్టు దిర్గి మొక్కు- శుద్దయితవు అని పటేలును బత్మిలాడింది లచ్చిమి.

అవ్వ శిన్నప్పుడు చెప్పినట్టే నడ్సుకుంటున్నది లచ్చిమి- తన మానంపోయినందుకు బాదపడలేదు- కోపమూ పడలేదు- తనను ముట్టుకున్నందకు పటేల్ మైలబడ్డడనీ- అందుకే పటేల్ శుద్ధి ఆలోచన జేసింది.

లచ్చిమి మాటలు యినుకుంట బాయి కాడికి నడ్వ నయితే నడ్సిండు రాములు- గాని- ఆడికి పోంగనే నన్ను బాయిల నూకేస్తదేమో- మాంకాలమ్మ సుట్టు దిర్గంగనే బలిస్తదేమో- నేను పాడుజేసినందుకు కోపంతోని నన్ను సంపేస్తదేమో- లేకపోతే నన్ను ఎందుకింత బత్మిలాడు తది- నా కాల్లకెందుకు మొక్కుతది- నాకు పాపం తగుల్త దని ఎందుకు అంటది- దీనెనకాల నన్ను సంపే ఆలోసన వున్నదేమో- నివొద్దెనే నన్ను సంపనీకే సూస్తున్నది- నన్ను సంపనీకే సూస్తున్నది అనుకోని బాయికాడికి రాంగనే రాములు లచ్చిమిని గబుక్కున బాయిలకు నూకేసిండు. గంతనే రెప్పగొట్టేంతసెపట్లనే లచ్చిమి బాయిలపడి నీల్లుమింగి మున్గిపోయింది. రాములు దిక్కులు సూస్కుంట దొంగోలె ఇంటికి తోకబీకిండు.

అంతే, నర్సిమ్మ లచ్చిమి పీనుగుమీద పడి అబోదిబో మంట- నెత్తినోరు గొట్టుకుంట పోరనోలె ఏడ్సు తున్నడు. ఎందరాగబట్టినా ఆగుతలేడు.

పటేలు, పటేలుపెండ్లాం ఇద్దరూ బిడ్డ సచ్చిపోయి నట్టు గుండె బర్గిండ్రు.

ఆల్లను సూసి అక్కడున్నోల్లందరూ యెక్కెల్లుబట్టి యేడ్వబట్టిండ్రు.

పానంబోయిన లచ్చిమికి పాడె గట్టిండ్రు.

పానం బాగలేని రాములుకు బండి గట్టిండ్రు.

పాడె బొందల్గడ్డ పోయింది.

బండి పట్నం దిక్కు పోయింది. ○